SAGAR BOREWELLS
Wishes a Happy Teachers Day
Pro. M.Rameshbabu
Mangalagiri
Ph: 7981075683, 9652246869

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

Wish all Teacher's
A HAPPY TEACHER'S DAY

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu.com rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):40 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం06-ఆదివారం12,సెప్టెంబర్ 2021

27 నెలల్లో-68 మెగా పరిశ్రమలు

రూ.30,175 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తి ప్రారంభం.. 46,119 మందికి ఉపాధి

- 27 నెలల్లో 68 మెగా పరిశ్రమలు
- రూ.30,175 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తి ప్రారంభం.. 46,119 మందికి ఉపాధి
- ఎంఎస్ఎంఈ, టెక్స్‌టైల్స్, స్పిన్నింగ్ మిల్స్‌కు ప్రోత్సాహకాల విడుదల సందర్భంగా సీఎం జగన్
- రూ.36,384 కోట్ల పెట్టుబడితో త్వరలో మరో 62 భారీ, మెగా ప్రాజెక్టులు
- వైఎస్సార్ నవోదయం ద్వారా రుణాల రీషెడ్యూల్
- కొప్పర్తిలో 3,155 ఎకరాల విస్తీర్ణంలో వైఎస్సార్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్
- రూ.25 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా ప్రణాళిక, 75 వేల మందికి ఉపాధి
- రూ.730 కోట్లతో 801 ఎకరాల్లో వైఎస్సార్ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్
- తద్వారా రెండేళ్లలో మరో 30 వేల మందికి ఉద్యోగావకాశాలు
- రూ.30 వేల కోట్ల పెట్టుబడిని ఆకర్షిస్తూ 10 వేల మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు
- రూ.13 వేల కోట్లతో భావనపాడు, మచిలీపట్నం, రామాయపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు
- లక్ష మందికి ఉపాధి లక్ష్యంగా కృష్ణపట్నం గ్రీన్ ఫీల్డ్ ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధి
- ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో రూ.2,500 కోట్లతో సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్
- ఆసరా, చేయూత లబ్ధిదారుల్లో 3,72,400 మంది అక్కచెల్లెమ్మలకు దుకాణాలు, పాడి ద్వారా ఉపాధి
- రేషన్ డోర్ డెలివరీ ద్వారా 18,525 మందికి ప్రత్యక్షంగా ఉపాధి
- స్టేట్ బిజినెస్ రిఫార్మ్ యాక్షన్ ప్లాన్ రిపోర్టు జాతీయ ర్యాంకుల్లో మన రాష్ట్రానికి మొదటి స్థానం
- మన ప్రభుత్వంపై పెట్టుబడిదారుల నమ్మకం, విశ్వసనీయతకు ఇది నిదర్శనం

2లో

సీఎం వైఎస్ జగన్ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలను బాధ్యతాయుత పౌరులుగా మార్చడంలో ఉపాధ్యాయుల కృషి గొప్పది అని కొనియాడారు.

ఈ నెల 16న-ఏపీ కేబినెట్ సమావేశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రి వర్గం ఈ నెల 16న సమావేశం కానుంది. సచివాలయంలో జరగనున్న రాష్ట్ర కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది.

6న అల్పపీడనం.. ఏపీలో భారీ వర్షాలు

అమరావతి, విశాఖ దక్షిణ: ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో ఈ నెల 6వ తేదీన అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది. అది పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరంవైపు కదిలే సూచనలున్నా దాని ప్రభావం రాష్ట్రంపై ఉంటుందని పేర్కొంది. దీనివల్ల 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు తీరప్రాంత జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. ఉత్తరాంధ్రలో పలుచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ నెల 11న శ్రీకాకుళం జిల్లాలో భారీవర్షాలు పడతాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

Rajadhani Vartalu Extends Warms greetings to all the Teachers on the occasion of TEACHER's DAY

ఏపీలో కొత్తగా 1,502 కరోనా కేసులు

అమరావతి: మహమ్మారి కరోనా వైరస్ ఉధృతి ఆంధ్రప్రదేశ్‌లో క్రమంగా తగ్గుముఖం పడుతోంది. తాజాగా (04-08-2021) 1,502 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి. 24 గంటల్లో 63,717 కరోనా పరీక్షలు చేశారు. 24 గంటల్లో 1,525 మంది కరోనా నుంచి కోలుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు నిర్వహించిన మొత్తం కరోనా పరీక్షలు 2,68,73,491. కాగా కొత్తగా 16 మంది కరోనా వైరస్‌తో బాధపడుతూ మృతి చెందారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ శనివారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఇప్పటివరకు కోలుకున్నవారి సంఖ్య 19,90,916 ఉండగా, ప్రస్తుతం 14,883 యాక్టివ్ కేసులు ఉన్నాయి.

State Control Room
Number: 0866 2410978
Covid -Health Advisory
Helpline: 104

'S' Rice Suppliers
"Eat Healthy Rice"
Vijayawada - 9849741984

ఓ యన్ఆర్ఐ(NRI) ఆవేదన

- యువతకు విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహనా కల్పిస్తున్న గుంటూరుకు చెందిన వి కాన్ఫిగర్ అనలిటిక్స్ సంస్థ
- నేను సైతం ఆంధ్రా అభివృద్ధిలో భాగమే నంటున్న వెంకట్
- రెండు దశాబ్దాలపాటు అమెరికాలో ఉండి మాత్రు దేశంపై మమకారంతో గుంటూరు తిరిగొచ్చిన వెంకట్.ఐ
- రాజధాని వార్తలు పత్రిక ఎడిటర్ తో చర్చించిన విషయాలు క్లుప్తంగా...

రాజధాని వార్తలు, డెస్క్: భారతదేశానికీ, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ కు తిరిగొస్తున్న యన్ఆర్ఐ లపై ప్రభుత్వం దృష్టి పెట్టి, వివిధ కంపెనీల స్థాపనకు స్వాగతించాలని వికాన్ఫిగర్ అనలిటిక్స్ సంస్థ అధిపతి వెంకట్.ఐ అభిప్రాయపడ్డారు. అమెరికాలో రెండు దశాబ్దాలపాటు ఉండి విభాజిత ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరులో వికాన్ఫిగర్ సంస్థ ను వెంకట్ స్థాపించారు. గత రెండు సంవత్సరాలు గా స్థానికంగా ఉన్న , తనకు ఎదురైన అనేక సమస్యలను అధిగమించి తాను స్థాపించిన సంస్థను విజయవంతంగా నడుపుతున్నారు. ఈ క్రమంలో అనేక మంది విద్యార్థులకు సలహాలు , సహాయకారాలు అందిస్తూ వారి అత్యున్నత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. తన సంస్థ ద్వారా శిక్షణ ఇవ్వటం, విద్యార్థుల నైపుణ్యాలను పదును పెట్టటం, వారి ఉపాధి అవకాశాలను మెరుగు పరచి అనేక మందికి ఉద్యోగాలు ఇప్పిస్తున్నారు.

విద్య, ఉద్యోగం కొరకు విదేశాలు వెళ్లే వారికీ మంచి సలహాలు, సూచనలు అందిస్తున్నారు. స్థానిక విద్యార్థులకు అవకాశాలు కల్పించాలనేదే అయన తపన.ఆ దిశగా తన సంస్థ ద్వారా విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు, శిక్షణ , నైపుణ్యాలు అభివృద్ధి పరచటం, స్థానికంగా అలాగే విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పించి నేనుసైతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగమవుతున్నారు. ఐతే స్థానిక ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవటం, సమయానికి ప్రభుత్వ సహాయం అందకపోవటం, సంప్రదింపుల ద్వారా జరగవలసిన విషయాలను ఏక పక్షంగా స్థానిక ప్రభుత్వం తీసుకోవటంతో కొంత నిరాశ, నిస్పృహలకు గురయ్యానని అయన తెలుపుతున్నారు.

యన్ఆర్ఐ లకు ఉన్న అవకాశాలను , వారి నైపుణ్యాలను, ఇన్వెస్ట్మెంట్లను, ఏపీ ప్రభుత్వం ఉ పయోగించు కోవాలని అయన అభిప్రాయం.ఆలా జరగని పక్షంలో విదేశాల్లో నుండి ఏపీ కి తిరిగి వచ్చిన వారిని అవమానపరచినట్లే ! వారి ఆవేదనను ప్రభుత్వాలు గుర్తించాలి. లక్షలలో ఉన్న తెలుగు యన్ ఆర్ ఐ లు , రిటర్న్డ్ యన్ ఆర్ ఐ ల కున్న అవకాశాలతో మరిన్ని పరిశ్రమలు వచ్చేటట్లు ప్రభుత్వం ప్రోత్సహించాలి. తద్వారా ఏపీ ని పారిశ్రామికంగా అభివృద్ధిలో అత్యున్నత స్థితికి చేర్చవచ్చు.



రాజధాని వార్తలు

ప్రజాస్వామ్యం, లౌకికవాదం వైపు ఉన్నామా !?

ప్రజాస్వామ్యం, లౌకికవాదం మాటల్లో, పుస్తకాలలోనేనా లేక ప్రజాస్వామ్య బద్ధంగా, లౌకికత్వంతో ఈ దేశ ప్రధానులు, ముఖ్య మంత్రులు ఆచరిస్తున్నారా !? లేక ఓ నియంతలాగా ప్రవర్తిస్తున్నారా !? నిర్ణయాలు తీసుకోవటంలో, అమలు పరచటంలో వారి రాజకీయ దురుద్దేశాలు ప్రస్ఫుటంగానే కన్పిస్తున్నాయి. ఆజాది కా అమృత్ మహోత్సవం, 75 వ స్వాతంత్ర్య సంవత్సరం వేడుకలు జరుపుకుంటున్న ఈ సంవత్సరంలో మన ప్రస్తుత, గత పాలకుల నిర్ణయాలను నిశితంగా పరిశీలిస్తే సొంత లాభం కొరకు తప్ప ప్రజా ప్రయోజనార్థం కొరకు కాదని తెలుస్తోంది. అంటే ఓ నియంతలాగా ప్రవర్తించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లుంది. అంటే ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని తుంగలో తొక్కినట్లే. చూడబోతే నిజానికి ఒక్క భారతదేశంలోనే కాదు, ప్రపంచంలో ఏ మూలనైనాసరే విభిన్న భావాలు, అభిరుచులు, దృక్పథాలు, ఆలోచనా విధానాలు ప్రజల్లో బాగా ప్రబలి ఉన్నప్పుడు వారిలో సహనం, సంయమనం, సహజీవనం లాంటి ఉత్తమ గుణాలను పెంపొందడం అత్యంత అవసరం. అసంఖ్యాక మతాలు, అభిమతాలు, సిద్ధాంతాలు, తత్వాలు విలసిల్లే భారత్ లాంటి దేశంలోనయితే ఇవన్నీ అనివార్యమయిన లక్షణాలు, ప్రజల్లో ఇవే గనక కొరవడితే జీవితం దుర్లరమై పోతుంది. సమాజం విషమయమైపోతుంది. మానవత మంటగలసిపోతుంది. ప్రపంచం నరకతుల్యమైపోతుంది. ప్రజాస్వామ్యం గా ఎన్నుకోబడిన మన ప్రభుత్వాలు లౌకికవాదాన్ని ప్రోత్సాహిస్తున్నాయా ? ఆ దిశగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటున్నాయో లేదో ప్రభుత్వాలే ఆలోచించాలి.

ప్రజాస్వామ్యంలో ఒకరు ఒక దృక్పథాన్ని ఆలోచిస్తున్నారంటే, ఒక తత్వాన్ని ఆశ్రయించారంటే, ఒక జీవన విధానాన్ని అవలంబిస్తున్నారంటే దానిపట్ల వారికి ప్రగాఢ విశ్వాసం, అది సత్యమైనదన్న సుస్థిర భావం, దాన్ని ఆచరించడం ద్వారానే తమ జీవిత పరమార్ల సిద్ధి సాధ్యమనే గట్టి నమ్మకం ఉన్నాయని అర్థం. వారికి అలా ఆలోచించేందుకు, ఆచరిం చేందుకు గలహక్కును ఎవరూ కాదనలేరు. ఇతరులకు మానసికంగానో, భౌతికం గానో హాని కలిగించకుండా, వారిని తమ భావాలవైపుకు మలచుకునే ప్రయత్నం చేసేందుకూడా వారికి హక్కు ఉంది. దాన్ని ఎవరూ తిరస్కరించలేరు. కాని అదే సమయంలో వారు ఎదుటివారికి సయితం ఆ హక్కులు గలవని గుర్తించాలి. ఆలా గుర్తించవలసిన అవసరం అంటిన ఉంది. ఇప్పుడున్న ప్రభుత్వాలు ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నాయా ? లేక ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయో ఆలోచించాలి. ప్రజా ప్రతినిధులు, చదువుకున్న మేధావులు ఆలోచించాలి. నిజమైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం వైపు ఉన్నామో లేదో అలోచించి ఆ దిశగా ముందడుగులు వేయాలని ఆశిద్దాం !?

అన్ని రకాల భూములను సర్వే చేస్తాం: మంత్రి పెద్దిరెడ్డి

అమరావతి: వైఎస్ఆర్ శాశ్వత భూహక్కు-భూరక్ష సర్వేను 2023 మార్చి నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. అన్ని రకాల భూములను సర్వే చేస్తామని ఆయన తెలిపారు. భూతగాదాలు, ఇనాం భూముల సమస్యను పరిష్కరించేందుకు కసరత్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల పర్యవేక్షణలోనే సర్వే నిర్వహించనున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి వెల్లడించారు.

COVID-19
HELPLINE
104

కరోనా కష్ట కాలంలో కూడా ప్రజలను ఆదుకున్నాం: మంత్రి బుగ్గన

రాజధాని వార్తలు, అమరావతి: టీడీపీ హయాంలో విచ్చలవిడిగా అప్పులు చేసి ప్రతిపక్ష నేతలు ఇప్పుడు ఆరోపణలు చేయడం హేయమైన చర్య అని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ధ్వజమెత్తారు. కరోనా వల్ల రాష్ట్ర ప్రభుత్వ రాబడులు భారీగా తగ్గినా, మహమ్మారి కట్టడికి రాష్ట్ర ప్రభుత్వం రూ.7,130.19 కోట్ల పైగా ఖర్చు పెట్టినట్లు పేర్కొన్నారు. కరోనా కారణంగా ఆర్థిక వ్యవస్థలు కుదేలుకావడంతో అన్ని రాష్ట్రాలు, దేశాలు అప్పులు చేస్తున్నాయని తెలిపారు.

పరిమితికి లోబడే అప్పులు చేస్తున్నాం తప్ప పరిమితికి మించి కాదని చెప్పారు. చదువే పిల్లలకి అతి పెద్ద ఆస్తి అంటూ రూ.25,914.13 కోట్లు, అవ్వాతాతలకు ఇంటి ఇంటికి రూ.37,461.89 కోట్ల పెన్షన్లు పంపిణీ, అక్క చెల్లెమ్మలకు వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత.. ఇలా కరోనా కష్టకాలంలో కూడా ప్రజలను ఆదుకున్నామన్నారు. అయితే అవాస్తవాలు, అసంబద్ధ ప్రచారాలతో ఒక వ్యూహం ప్రకారం టీడీపీ విషప్రచారం చేస్తోందని మంత్రి బుగ్గన మండిపడ్డారు.

ఏపీ: 47 కార్పొరేషన్లకు 481 డైరెక్టర్ల నియామకం

రాజధాని వార్తలు, అమరావతి: రాష్ట్రంలో 47 కార్పొరేషన్లకు 481 డైరెక్టర్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి డైరెక్టర్ల వివరాలను శనివారం వెల్లడించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాల కృష్ణ, హోం మంత్రి మేకతోటి సుచరిత, ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యే మేరుగ నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకం ఊసే లేదన్నారు. రాజ్యసభ సీటు విషయంలో బాబు ఎస్సీలను అవమానించారన్నారు. చంద్రబాబు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఓటు బ్యాంక్‌గానే చూశారన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా డైరెక్టర్ల నియమకంలోనూ పాల్గొని అన్ని వర్గాలకు పెద్దపీట వేశారన్నారు. సామాజిక న్యాయం కార్పొరేషన్ల స్థాయిలో అమలయ్యే విధంగా తయారు చేశారన్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీలకు 58 శాతం పదవులు ఇచ్చామన్నారు. మహిళలకు 52 శాతం అవకాశం కల్పించామన్నారు. ఓసీలకు 42 శాతం పదలిచ్చామని తెలిపారు. బలహీన వర్గాలను ముందుకు తీసుకురావడమే సీఎం జగన్ లక్ష్యమని సజ్జల అన్నారు.

- **బీసీలంటే చంద్రబాబుకు చులకన: మంత్రి వేణుగోపాల కృష్ణ**

బీసీలంటే చంద్రబాబుకు చులకన అని, వారిని ఓటు బ్యాంక్‌గానే చూశారని మంత్రి వేణుగోపాల కృష్ణ అన్నారు. బలహీన వర్గాలకు సీఎం జగన్ భరోసా కల్పించారన్నారు. సీఎంకు, సామాన్యుడికి మధ్యలో ఎవరూ లేరన్నారు.

- **మహిళలకు 52 శాతం పదవులు: సుచరిత**

మహిళలకు సీఎం వైఎస్ జగన్ అధిక ప్రాధాన్యం ఇచ్చారని హోంమంత్రి సుచరిత అన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్ల నియామకంలో మహిళలకు 52 శాతం పదవులు ఇచ్చారన్నారు. 31 లక్షల ఇళ్ల పట్టాలన్నీ మహిళల పేరు మీదే ఇచ్చి వారి ప్రాధాన్యం ఏమిటో చెప్పారని సుచరిత అన్నారు.

- **ఎమ్మెల్యే మేరుగ నాగార్జున మాట్లాడుతూ..** బలహీనవర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న నాయకుడు సీఎం జగన్ అని అన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్ల నిమామకంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ.. కొంతమంది కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన దాన్ని పదవి అనుకోకుండా బాధ్యతలా పని చేయాలన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే వారి పట్ల మనమంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపీ పేర్కొన్నారు.

27 నెలల్లో-68 మెగా పరిశ్రమలు

1వ పేజీ తరువాయి

అమరావతి: మనందరి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఈ 27 నెలల్లోనే రూ.30,175 కోట్ల పెట్టుబడితో 68 భారీ, మెగా పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ పరిశ్రమల ద్వారా 46,119 మందికి ఉపాధి లభించిందని తెలిపారు. మరో రూ.36,384 కోట్ల పెట్టుబడితో మరో 62 భారీ, మెగా ప్రాజెక్టులు కూడా ప్రారంభం కాబోతున్నాయని, వీటిద్వారా 76,916 మందికి రాబోయే రోజుల్లో ఉపాధి లభిస్తుందని వెల్లడించారు.

క్యాంపు కార్యాలయం నుంచి ఎంఎస్ఎంఈ, టెక్స్‌టైల్స్, స్పిన్నింగ్ మిల్స్‌కు ప్రోత్సాహకాలు విడుదల చేసిన సందర్భంగా లబ్ధిదారులనుద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కష్టకాలంలో మన రాష్ట్రంలోని పరిశ్రమలు, వాటి మీద ఆధారపడిన కుటుంబాలకు మరింత దన్నుగా నిలుస్తున్నామని చెప్పారు. 12 లక్షల మందికి ఉపాధినిస్తున్న ఎంఎస్ఎంఈలు, టెక్స్‌టైల్ స్పిన్నింగ్ మిల్స్‌కు ఊతమిస్తూ రూ.1,124 కోట్ల ప్రోత్సాహకాలు విడుదల చేస్తున్నామని చెప్పారు. ఎంఎస్ఎంఈలకు నేరుగా దాదాపు రూ.450 కోట్లు, టెక్స్‌టైల్ మిల్స్ వారి ఖాతాల్లోకి మరో రూ.230 కోట్లు వెళ్తాయన్నారు. టెక్స్‌టైల్ మిల్లులకు ఇవ్వాల్సిన రూ.450 కోట్ల విద్యుత్ చార్జీ రీయింబర్స్‌మెంట్‌ను వారు భవిష్యత్తులో కట్టబోయే కరెంటు బిల్లుల్లో రిబేటు ఇచ్చేలా చేస్తున్నామని స్పష్టం చేశారు. సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..

- **లబ్ధిదారుల్లో 62 శాతం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు**

మన ప్రభుత్వం ఇస్తున్న ఈ ప్రోత్సాహకాలతో లబ్ధిపొందుతున్న మొత్తం యూనిట్లలో 62 శాతం ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు ఉన్నారు. వీరంతా చిన్న చిన్న వాళ్లు. ఈ యూనిట్లలో 42 శాతం అక్క చెల్లెమ్మలవే.

ఈ బెనిఫిట్స్ రాకపోతే వీళ్లందరూ రోడ్డున పడే పరిస్థితి ఉంటుందని గత పాలకులు ఎన్నడూ ఆలోచించలేదు. మనం అధికారంలోకి వచ్చాక పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగావకాశాలు కల్పిస్తూ చట్టం చేశాం.

- **రూ.3,236 కోట్ల రుణాలు రీ షెడ్యూల్**

అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే వైఎస్సార్ నవోదయం అనే కొత్త స్కీంను తీసుకు వచ్చి బ్యాంకులతో కలిసికట్టుగా పనిచేస్తూ 1,08,292 ఎంఎస్ఎంఈ ఖాతాలకు సంబంధించి రూ.3,236 కోట్ల రుణాలను రీషెడ్యూల్ చేశాం.

దీంతోపాటు 2,49,591 ఎంఎస్ఎంఈ బ్యాంకు ఖాతాలకు అత్యవసర క్రెడిట్ లైన్ హామీ పథకాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చాం. తద్వారా రూ.5,973 కోట్ల బ్యాంకు రుణాలతో అదనపు వర్కింగ్ క్యాపిటల్ రుణ సదుపాయాన్ని ఏర్పాటు చేశాం.

- **కొప్పర్తిలో మెగా ఇండస్ట్రియల్ హబ్**

రూ.25 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో వైఎస్సార్ జిల్లా కొప్పర్తిలో 3,155 ఎకరాల విస్తీర్ణంలో వైఎస్సార్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్‌ను అభివృద్ధి చేస్తున్నాం. దీని ద్వారా దాదాపు 75 వేల మందికిపైగా ఉపాధి లభిస్తుంది.

ఇదే కొప్పర్తిలో ఎలక్ట్రానిక్ పరిశ్రమలను ఆకట్టుకునేలా వైఎస్సార్ ఈఎంసీ (ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్) స్థాపిస్తున్నాం. దీనిద్వారా దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. 801 ఎకరాల్లో రూ.730 కోట్లతో దీనిని ఏర్పాటు చేస్తున్నాం. దీని ద్వారా అక్కడ మరో 30 వేల మందికి రెండేళ్లలోపే ఉద్యోగావకాశాలు కల్పించే పరిస్థితి ఉంటుంది.

- **రైతుల కోసం 10 వేల మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు**

30 సంవత్సరాల పాటు రైతులకు ఉచితంగా, నాణ్యమైన కరెంటును ఎలాంటి ఢోకాలేకుండా ఇచ్చేలా 10 వేల మెగావాట్ల సోలార్ ప్రాజెక్టును ఏర్పాటు చేయబోతున్నాం.

దురదృష్టవశాత్తు గిట్టని వాళ్లు కోర్టుకు వెళ్లారు. దీనివల్ల టెండర్లు ఖరారు చేసి పనులు మొదలు పెట్టలేకపోయాం. కోర్టు తీర్పు రాగానే పనులు వేగవంతంగా జరుగుతాయి. రూ.30 వేల కోట్ల పెట్టుబడి రావడమే కాకుండా, యూనిట్ రూ.2.48కే కరెంట్ అందుబాటులోకి వస్తుంది. దీనివల్ల ప్రభుత్వంపై భారం తగ్గుతుంది.

- **విద్యుత్, రోడ్లు, నీటిపై దృష్టి**

మునుపెన్నడూ లేని విధంగా పారిశ్రామిక రంగానికి అవసరమైన విద్యుత్తు, రోడ్లు, నీరు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో పారిశ్రామిక విధానంలో ఈ అంశాలకు ప్రాధాన్యత కల్పించాం.

ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక విధానంలో భాగంగా ఎస్సీలు, ఎస్టీలు, వెనకబడ్డ వారు పరిశ్రమలు స్థాపించేలా వైఎస్సార్ బడుగు వికాసం తీసుకు వచ్చాం. రూ.కోటిలోపు పెట్టుబడి పెట్టే ఎస్సీ, ఎస్టీలకు 45 శాతం, బీసీ వర్గాలకు 35 శాతం పెట్టుబడిలో సబ్సిడీ ఇస్తూ ప్రోత్సహించే కార్యక్రమాన్ని చేపట్టాం.

ఇవికాకుండా పవర్ సబ్సిడీలు, ల్యాండ్ కొనుగోలులో రిబేటు... ఇలాంటి ప్రోత్సాహకాలు కూడా ప్రత్యేకించి ఈ వర్గాలకు అందిస్తున్నాం.

మూడు ఇండస్ట్రియల్ కారిడార్‌ల అభివృద్ధి

రాష్ట్ర వ్యాప్తంగా వేగవంతమైన అభివృద్ధి కోసం విశాఖపట్నం%--% చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, చెన్నై%--%బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేస్తున్నాం.

చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా రూ.2,139 కోట్ల అంచనా వ్యయంతో దాదాపు 13 వేల ఎకరాల విస్తీర్ణంలో కృష్ణపట్నం గ్రీన్ ఫీల్డ్ ఇండస్ట్రియల్ నోడ్‌ను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ఒక్క నోడ్ ద్వారానే దాదాపు లక్ష మందికి ఉపాధి లభిస్తుంది. రాబోయే రోజుల్లో చాలా ఫోకస్డ్‌గా కార్యక్రమాలు చేపడుతున్నాం.

- **రూ.13.5 వేల కోట్లతో కడపలో స్టీల్ ప్లాంట్**

రాష్ట్ర పునర్విభజన చట్టంలో కడపలో స్టీల్‌ప్లాంట్ పెడతామని కేంద్రం మాట ఇచ్చింది. అయితే అది కార్యరూపం దాల్చకపోవడంతో.. కచ్చితంగా ఆశలు నెరవేర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తనంతట తానుగా అడుగులు ముందుకేసింది.

ప్రైవేటు పార్టీలతో కలిసి అక్కడ ప్లాంట్ పెట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాం. ఏపీ పునర్విభజన చట్టంలో ప్రస్తావించిన ప్రకారం 3 మిలియన్ టన్నుల సామర్థ్యంతో రాష్ట్ర ప్రభుత్వమే అడుగులు ముందుకేసి వైఎస్సార్ జిల్లా సున్నపురాళ్లపల్లిలో దాదాపు రూ.13,500 కోట్లతో వైఎస్సార్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేసింది. పనులకు శ్రీకారం చుట్టాం.

- **రూ.13 వేల కోట్లతో మూడు పోర్టులు**

భావనపాడు, మచిలీపట్నం, రామాయపట్నంలో రూ.13 వేల కోట్లతో 2024 నాటికి మూడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి చేసేలా శ్రీకారం చుట్టాం. రామాయపట్నం, భావనపాడు పోర్టులకు ఇప్పటికే టెండర్లు పిలిచాం. మచిలీపట్నం పోర్టు కోసం టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది.

- **ఇవి కాకుండా రూ.3,827 కోట్ల వ్యయంతో** 2 దశల్లో 9 కొత్త ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి చేస్తున్నాం. మన వాళ్లు జీవనోపాధికోసం పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దులకు వెళ్లి పట్టుబడితే.. వారిని తీసుకురావడం కోసం నానా అగచాట్లు పడుతున్న పరిస్థితుల్లో మనమే ఫిషింగ్ హార్బర్లను నిర్మించి, వారికి ఇక్కడే ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తున్నాం.

శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెం, విశాఖ జిల్లా పూడిమడక, తూర్పుగోదావరి జిల్లా ఉప్పాడ, పశ్చిమ గోదావరి జిల్లా బియ్యపుతిప్ప, గుంటూరు జిల్లా నిజాంపట్నం, ప్రకాశం జిల్లా వాడరేవు, కొత్తపట్నం, నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె, కృష్ణా జిల్లా మచిలీపట్నం.. ఈ 9 ప్రాంతాల్లో హార్బర్లను అభివృద్ధి చేస్తున్నాం.

ఇప్పటికే నాలుగు హార్బర్ల కోసం టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టాం. మిగిలిన వాటి కోసం టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తున్నాం. వీటి ద్వారా 76,230 మంది మత్స్యకార సోదరులకు నేరుగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. 2024 నాటికి పరోక్షంగా 35 వేల మందికి హార్బర్ల అనుబంధ పరిశ్రమల వల్ల ఉద్యోగాలు లభిస్తాయి.

- **ఆసరా, చేయూత ద్వారా ఉపాధి అవకాశాలు**

గ్రామీణ స్థాయి నుంచి ఉపాధి అవకాశాలను కల్పించాలనే ఉద్దేశంతో మనందరి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. ఆసరా, చేయూత పథకాల ద్వారా స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టాం. అమూల్, ఐటీసీ, హిందుస్థాన్ లీవర్, ఫ్రోక్టర్ అండ్ గాంబిల్, రిలయన్స్.. తదితర భారీ సంస్థలతో ఆయా పథకాల లబ్ధిదారులను టై అప్ చేశాం.

1,07,232 మంది అక్కచెల్లెమ్మలకు కిరాణా దుకాణాలు, చిరు వ్యాపారాలు పెట్టించాం. 2,65,168 మంది అక్కచెల్లెమ్మలకు అమూల్ ద్వారా టై అప్ చేయించడమే కాకుండా ఆవులు, గేదెలు, గొర్రెల పెంపకం ద్వారా ఉపాధి కల్పించాం. మొత్తంగా 3,72,400 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు ఉపాధి చూపించాం.

- **ఎన్నో కార్యక్రమాలు.. అందరికీ అండ**

జగనన్న తోడు కార్యక్రమం ద్వారా 9.51 లక్షల మంది చిరు వ్యాపారులకు సున్నా వడ్డీకే రుణాలు ఇప్పించి, ఆ వడ్డీ సొమ్మును ప్రభుత్వమే కట్టేట్టుగా అమలు చేస్తున్నాం. ఇది కాక ఇంటివద్దకే రేషన్ కార్యక్రమంలో భాగంగా ఒక్కో వాహనం రూ.5.8 లక్షల వ్యయంతో 9,260 రేషన్ వాహనాలను 90% సబ్సిడీతో అందించాం.

దీనివల్ల ఒక్కో వాహనానికి ఇద్దరు చొప్పున 18,525 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించాం. నా కుటుంబ సభ్యులైన ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీ సోదరులే దాదాపు 80 శాతం మందికి మేలు జరుగుతోంది.

పార్లమెంటు నియోజకవర్గానికి ఒకటి చొప్పున 2,500 కోట్లతో 25 సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయబోతున్నాం. త్వరలోనే వీటి పనులు ప్రారంభం అవుతాయి.

తద్వారా రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసే పంటకు వాల్యూ ఎడిషన్ క్రియేట్ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రూ.3 వేల కోట్ల ధరల స్థిరీకరణ నిధికి ఒక వైపున సాధికారతనిస్తూ, మరో 30 వేల మందికి ప్రత్యక్షంగా, ఇంకో 50 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది.

ఆక్వా ఉత్పత్తుల స్థానిక వినియోగం పెంచేందుకు 23 ప్రీ ప్రాసెసింగ్ యూనిట్లు, 10 ప్రాససింగ్ యూనిట్లు నెలకొల్పుతున్నాం. వీటితోపాటు 100 హబ్స్‌ను, ప్రతి గ్రామానికీ మత్స్య ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చేలా 14,500 రిటైల్ షాపులను ఏర్పాటు చేస్తున్నాం. వీటి ద్వారా ఆక్వా రంగంలో రూ.1,200 కోట్ల పెట్టుబడులు పెడుతున్నాం. 1,01,500 మందికి ఉపాధి లభిస్తుంది.

- **జాతీయ ర్యాంకుల్లో మొదటి స్థానం**

పారిశ్రామిక రంగంపై ర్యాంకింగ్‌లు ఇచ్చేటప్పుడు కేంద్ర ప్రభుత్వం, వరల్డ్ బ్యాంకు దేశంలో మొట్టమొదటి సారిగా పారిశ్రామిక వేత్తల నుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకుని ర్యాంకింగ్‌లు ఇచ్చాయి. స్టేట్ బిజినెస్ రిఫార్మ్ యాక్షన్ ప్లాన్ రిపోర్టు జాతీయ ర్యాంకుల్లో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని చెప్పడానికి గర్వపడుతున్నాను. పారిశ్రామిక వేత్తలను ఎంతలా సపోర్టు చేస్తున్నామో.. కేంద్ర ప్రభుత్వం, వరల్డ్ బ్యాంకులు నేరుగా వారినే అడిగి దేశ వ్యాప్తంగా సర్వే చేపట్టి, ఈ ర్యాంకులను ప్రకటించాయి. ఇందులో ఏపీకి మొదటి స్థానం రావడం అనేది.. పారిశ్రామిక రంగానికి చెందిన వ్యక్తులు, పెట్టుబడిదారులు రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంచిన నమ్మకానికి, విశ్వసనీయతకు నిదర్శనం ఇది. పరిశ్రమలకు అండగా, వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలబడుతున్న మనందరి ప్రభుత్వానికి దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరి చల్లని దీవెనలు కూడా సదా ఉండాలని కోరుకుంటున్నాను.

- **త్వరలో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు శంకుస్థాపన**

ఎయిర్ పోర్టుల అభివృద్ధిలో భాగంగా ఈ ఏడాది మార్చిలో కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయాన్ని మనందరి ప్రభుత్వం ప్రారంభించింది. రూ.3 వేల కోట్లతో భోగాపురంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేస్తాం.

దీనిపై కూడా గిట్టనివారు కొంత మంది కోర్టులో కేసులు వేశారు. వీటిని పరిష్కరించే ప్రయత్నం జరుగుతోంది. దేవుడి దయతో త్వరలోనే పరిష్కారం అయ్యి, అన్నీ బాగుంటే వచ్చే నెలలోనే దానికి శంకుస్థాపన చేద్దామని గట్టి నమ్మకంతో ఉన్నాం.

నిజాయితీగా, చిత్తశుద్ధితో అడుగులు ముందుకు వేస్తున్నాం. తద్వారా పరిశ్రమలు పెట్టిన వారికే కాకుండా, అక్కడ పని చేస్తున్న వారికీ మంచి జరిగేలా మనసా, వాచా, కర్మణ ముందుకెళుతున్నాం. చంద్రబాబు హయాంలో 2015 నుంచి ఎంఎస్ఎంఈలకు పెట్టిన బకాయిలు రూ.904 కోట్లు, స్పిన్నింగ్ మిల్లుల బకాయిలు రూ.684 కోట్లు.. మొత్తంగా రూ.1,588 కోట్లు మనందరి ప్రభుత్వం చెల్లించింది. ఈ 27 నెలల కాలంలోనే ఎంఎస్ఎంఈలకు మనందరి ప్రభుత్వం అందించిన మొత్తం ప్రోత్సాహకాలు రూ.2,086 కోట్లు. – సీఎం వైఎస్ జగన్

రద్దు చేయడం సరి కాదు

- **ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమం రద్దు చేయడం సరి కాదు**
- **కోవిడ్ జాగ్రత్తలు తీసుకుని అవార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటే బావుండేది**

రాజధాని వార్తలు, పార్వతీపురం టౌన్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5న నిర్వహించాల్సిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం రద్దు చేయడం సరికాదని, కోవిడ్ జాగ్రత్తలు అమలు చేసి అవార్డులను అందిస్తే బావుండేదని ఏపీ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం అభిప్రాయపడ్డారు.

కోవిడ్ కారణంగా గత ఏడాది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రకటించకుండా రద్దు చేశారని, అయితే ఈ సంవత్సరం బెస్ట్ టీచర్ అవార్డుల కొరకు ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 1 వరకు దరఖాస్తులు స్వీకరించి రెండో తేదీ నాటికి అవార్డుల ఎంపిక పూర్తి చేసిన తర్వాత హఠాత్తుగా టీచర్ అవార్డుల కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు విద్యాశాఖ ప్రకటించడం శోచనీయమన్నారు.

ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలను అందచేసినందుకు, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవాలని ఎంతో ఆశతో ఎదురు చూశారన్నారు. కానీ వరుసగా రెండు సంవత్సరాలు ఉపాధ్యాయ అవార్డులను ఇవ్వకుండా రద్దు చేయడంతో ఉపాధ్యాయులు తీవ్ర నిరాశకు గురయ్యారని , ప్రభుత్వ నిర్ణయంపై క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయ వర్గాల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోందని సామల ఆవేదన వ్యక్తం చేశారు.

కోవిడ్ ప్రోటోకాలను అమలు చేయడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, కాకుంటే కోవిడ్ జాగ్రత్తలు తీసుకుని స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించుకున్నామని, కోవిడ్ నిబంధనలు అమలు చేస్తూ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేస్తున్న విధంగానే ఉపాధ్యాయ దినోత్సవం కూడా నిర్వహించినట్లైతే టీచర్స్ అందరు సంతోషించే వారని సామల పేర్కొన్నారు.

సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు పంచల సాంబశివరావు మాస్టారు గారిని ఎమ్మెల్యే ఆర్కే మాస్టారు గారి శిష్యులు కలిసి సత్కరించారు

ఎయిమ్స్-లాబ్స్ ప్రారంభం

♦ సమగ్ర హృదయ, ఊపిరితిత్తుల సంకేతాల సిమ్యులేటర్ - ఫిజియాలజీ విభాగం

రాజధాని వార్తలు, మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ లోని ఎయిమ్స్ మంగళగిరిలోని ఫిజియాలజీ విభాగంలో సమగ్ర హృదయ మరియు ఊపిరితిత్తుల సంకేతాల సిమ్యులేటర్ ప్రయోగశాల, అత్యాధునిక హై ఎండ్ సిమ్యులేటర్లను కలిగి ఉంది, ఇది గుండె మరియు ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న రోగులలో కనిపించే వివిధ క్లినికల్ సంకేతాలను అనుకరించగలదు. ఇది మెడికల్ విద్యార్థులను రోజులో ఏ సమయంలోనైనా తమ స్వంత వేగంతో క్లినికల్ పరీక్షను అధ్యయనం చేయడానికి మరియు ఒక కండక్‌లో ఎన్నిసార్లు అయినా పునరావృతం చేయడానికి అనుమతిస్తుంది

♦ వర్చువల్ డిసెక్షన్ ల్యాబ్ ప్రారంభం

అనాటమీ విభాగం, ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మంగళగిరి 'ది వర్చువల్ డిసెక్షన్ ల్యాబ్ ', సెప్టెంబర్ 4, 2021, ఉదయం 11:00 గంటలకు సమకాలీకరించబడిన బహుళ విజువలైజర్ సిస్టమ్ డిసెక్షన్ హాల్, గ్రౌండ్ ఫ్లోర్, ల్యాబ్ బిల్డింగ్ లో మా ప్రియమైన డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠి ద్వారా ప్రారంభించబడింది. ఈ సమకాలీకరించబడిన మల్టిపుల్ విజువలైజర్ సిస్టమ్ అనాటోమేజ్ కన్వర్టిబుల్ టేబుల్, అనాటోమేజ్ వాల్ కలిగి ఉంటుంది 4 సింక్రోనస్ స్క్రీన్‌లు మరియు రియల్ సిమ్ టిల్ట్ టేబుల్‌తో పూర్తిగా ప్రీలోడ్ చేయబడిన పూర్తి 3%ణ% అనాటమీ రియల్ యూజర్ దిగుమతి చేసుకున్న CT, MRI డేటా నుండి అనుకూలీకరించదగిన మానవ శవాలు రేడియోలాజికల్ సమీక్ష మరియు వర్చువల్ శవపరీక్ష నమూనా కోసం రాబోయే PACS. వర్చువల్ కాడవర్ కావచ్చు కండరాలు, నరాలు, రక్త నాళాలు, ఎముకలు మరియు కింద చర్మం నుండి విచ్ఛిన్నమై పునర్నిర్మించబడింది అపూర్వమైన స్థాయిలో ఇతర అంతర్గత అవయవాలు మరియు దాని ఖచ్చితమైన శరీర నిర్మాణ శాస్త్రాన్ని 3D లో అన్వేషించవచ్చు వైద్య విద్యార్థులకు ఏ కాడవర్ అందించే దానికంటే మించి. విద్యా ఉపయోగం కాకుండా, ఇది కావచ్చు ఏదైనా ఆసక్తికరమైన సందర్భాలలో శస్త్రచికిత్స ప్రక్రియలను చర్చించడానికి మరియు ప్రణాళిక చేయడానికి ఉపయోగిస్తారు.

- రూ. కోట్ల విలువైన భూమికి స్కెచ్.. బీజేపీ నేత అరెస్టు
- తప్పుడు జీపీఏతో అమ్మ జూపిన కొమ్మాదిలోని భూమి ఇదే
- రూ. కోట్ల విలువైన భూమికి స్కెచ్
- మోసం చేసి అమ్మేందుకు ప్రయత్నించిన బీజేపీ నేత శ్రీనివాసరావు అరెస్టు
- రిమాండ్‌కు తరలించిన పీఎంపాలెం పోలీసులు

మోసం చేసి అమ్మేందుకు...

రాజధాని వార్తలు, విశాఖపట్నం/భీమిలి: కొమ్మాదిలో రూ.కోట్ల విలువైన 12.26 ఎకరాల స్థలానికి తప్పుడు జీపీఏ సృష్టించి రిజిస్ట్రేషన్ చేసేందుకు యత్నించిన అల్లిపురానికి చెందిన బీజేపీ కోశాధికారి జరజాపు శ్రీనివాసరావును పీఎం పాలెం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తన భర్త పేరున ఉన్న ఈ భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి విక్రయించాలని చూస్తున్నారని గత బుధవారం పీఎంపాలెం పోలీసుస్టేషన్‌లో బాధితుడు కృష్ణచౌదరి భార్య లక్ష్మీసూర్య ప్రసన్న ఫిర్యాదు చేయడం తెలిసిందే. దీనిపై రంగంలోకి దిగిన పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. విశాఖ రూరల్ మండలం కొమ్మాది రెవెన్యు గ్రామం సర్వే నంబరు.

53/1 నుంచి 4 సబ్ డివిజన్‌లు, 54/2, 54/4, 54/5, 54/6 తదితర సబ్ డివిజన్‌లలో అమెరికాలో ఉంటున్న తుమ్మల కృష్ణ చౌదరికి 12.26 ఎకరాలు విలువైన భూమి ఉంది. సుమారు వంద కోట్లు విలువ చేసే భూమికి తప్పుడు జీపీఏ సృష్టించి అల్లిపురానికి చెందిన బీజేపీ కోశాధికారి జరజాపు శ్రీనివాసరావు బేరం పెట్టాడు. కొనుగోలుకు సిద్ధపడిన కొంతమంది దీనిపై పత్రిక ప్రకటన ఇచ్చారు. వారం రోజుల వరకు ఎటువంటి అభ్యంతరాలు రాకపోవడంతో భూమి కొనుగోలుకు వీరు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు రూ.3.49 కోట్లు అడ్వాన్సుగా అకౌంట్‌లో జమచేశారు. అయితే కృష్ణ చౌదరి పేరుమీద ఐసీఐసీఐ బ్యాంకు కూర్మన్నపాలెం బ్రాంచిలో తప్పుడు ధ్రువపత్రాలతో ఖాతా తెరిచాడు. ఈ ఖాతా నుంచి చౌదరి భార్య ఖాతాకు రూ.60 లక్షలు బదిలీ అవడంతో ఈ వ్యవహారం వెలుగు చూసింది.

భూ యజమాని అమెరికాలో..

ఈ భూమికి సంబంధించిన యజమాని అమెరికాలో ఉండడంతో జీపీఏని అమెరికాలో ఆగస్టు 5న తయారు చేయించి అక్కడ ఇండియా ఎంబసీలో అనుమతితో ఇండియాకు పంపించినట్లు తప్పుడు పత్రాలు సృష్టించారు. గత నెల 23న జిల్లా రిజిస్ట్రార్ వేలిడేషన్ తర్వాత 26వ తేదీన మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చింది. దీనికి మార్కెట్ విలువ తక్కువగా వెయ్యడంతో డాక్యుమెంట్‌ను పెండింగ్‌లో పెట్టి సబ్ రిజిస్ట్రార్ దీనిపై పునఃపరిశీలన చేసి వాస్తవాలు పరిశీలించాలని జిల్లా రిజిస్ట్రార్‌కు గత నెల 31న పంపించారు. ఇది ఇలా ఉండగా పేపరు ప్రకటన తర్వాత భూ యజమాని భార్య తుమ్మల లక్ష్మి సూర్యప్రసన్న తెరమీదకు వచ్చారు. దీనిపై పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు.

ఈ వ్యవహారంలో రూ.3.49 కోట్లు ఐసీఐసీఐ బ్యాంకు కూర్మన్నపాలెం బ్యాంకులో తప్పుడుపత్రాలతో కృష్ణచౌదరి పేరిట ఉన్న అకౌంట్‌లోకి జమ అయ్యాయి. ఈ అకౌంట్ నుంచి రూ.60 లక్షలు కృష్ణచౌదరి భార్య ఖాతాలోకి ట్రాన్స్‌ఫర్ అవ్వడంతో ఈకేసు కొత్త మలుపు తిరిగింది. ఈనగదు తాను సూర్య నుంచి అప్పుగా తీసుకున్నానని ఆమె బుకాయిస్తున్నప్పటికీ అందుకు తగిన ఆధారాలు లేవని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈనేపథ్యంలో బ్యాంక్ అధికారుల పాత్రతోపాటు ఈమె పాత్రకూడా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

బాధ్యులందరినీ అరెస్టు చేస్తాం: సీఐ

ఈ కేసులు తప్పుడు జీపీఏ సృష్టించి ప్రైవేటు భూమిని అమ్మేసేందుకు ప్రయత్నించిన అల్లిపురం, రామాలయం వీధికి చెందిన జరజాపు శ్రీనివాసరావు(51)ని ఐపీసీ 467, 468, 471, 120 కింద అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్టు పీఎంపాలెం పోలీసు సీఐ రవికుమార్ చెప్పారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్నారనేదానిపై లోతుగా విచారణ లోతుగా చేస్తున్నామని వారందరినీ కూడా అరెస్టు చేస్తామని సీఐ తెలిపారు.

GOUSE BASHA FURNITURE WORKS
Ponnur Road, hussaing Nagar 2nd lane, Mosque Complex, GUNTUR
Propritor Hamadi # 9985271827

COVID19-State Control Room
0866 2410978
Helpline: 104

Vastitude Software Consulting, Jobs
Md.Azar
8639228444

Reachout to 2 Lakh readers via Rajadhani Vartalu
Call us : 9440662699

RAJADHANI CLASSFIED Ad. Call
9440662699 rajadhanivartalu.com

EDUCATION
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి 94930657
- విట్ యూనివర్సిటీ ఏపీ ఐనవోలు 0863-2370444
- SRM University AP, Neerukonda, 0863-2429299
- Kallam Engineering College, Guntur 0863-2119726

VENDORS
- YSR Bahujana Sankchema Sangham, 6305479394
- సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి, 7881075683, 9652246869
- Ravikant , IT consulting 9908188454
- Divya Wedding Cards Vijayawada, 0866-2479651
- Films-direction Firoz, 9246400125
- Video Shooting Hareesh, 9666643567
- NRI Insurence needs call Naveen at 6305479394
- Galisa S Real Estate Amaravati, 7288851163
- Madhu Graphics Designer Hyderabad 6303728907
- Ecommerce Consulting call Naveen, 9008640610

HOSPITALS
- Chintaluru Ayurvedam Dr.D.Vishwanath Visakhapatnam, 9032990138
- డా. రహీమ్ బాషా హోసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం,గుంటూరు జిల్లా 8008685824
- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, డా.యంఎ.రెహమాన్ విజయవాడ 0866-2475087
- Sastry Balm Ayur-Mangalagiri 7999959999
- Nuface Clinic Dr.Mehboob Shaik 9849122788
- A.Yesubabu Newcity Limb Ctr, Guntur 9951066705

INSTITUTIONS
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
- APSSDC Helpline Tadepalli 8004252422
- ChaitanyaG.G. Bank Rayapudi, Guntur Dt. 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పర స్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం 0866-2452129
- APNRT Helpline,Tadepalli 0863-2340678
- USA Smartdeals Gloves,masks, 2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి 9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి 994860855
- Digital Exponents, Kishore Reddy; 7793903754 digitalexponents.in

CHARITABLE
- Immanuel Church, Inavolu 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- Santiduta ministries Mangalagiri, 9110521321
- Gnanandam,Inavolu Church, 8790878542
- SriSarada Peetham Visakhapatnam, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా అధ్యక్షులు గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054
- Design-Efliers & Letters Call Ram 9182147451

పెళ్లి పందిరి
- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్ అన్ని కులాల వారికీ వివాహ సంబంధముల కొరకు, సంప్రదించండి విజయవాడ - 985394613

NANI SWEETS
MANGALAGIRI
8374220220
9989229799

AYYOOB BIRYANI HOUSE,
Ibrahimpatnam
9502727306

ఒబెసిటీతో ప్రమాదం

- తింటున్నారా.. ఒబెసిటీ సమస్య రావొచ్చు

విజయవాడ: విజయవాడ, గుంటూరు నగరాల యువత, చిన్నారులు బిర్యానీపై మనసు పారేసుకుంటున్నారు. బిర్యానీతోపాటు, నాన్‌వెజ్ వంటకాలను తరచూ లాగించేస్తున్నారు. ఆహారంలో నూనె, కార్బొహైడ్రేట్లు ఎక్కువగా ఉండటంతో చిన్న వయసులోనూ ఊబకాయులుగా మారి అనారోగ్యం పాలవుతున్నారు. మరోవైపు మధ్య వయస్సు, వృద్ధులు సంప్రదాయ, ఆర్గానిక్ ఆహారానికి మళ్లుతున్నారు. దీంతో నగరంలో ఆర్గానిక్ స్టాళ్లు వెలుస్తున్నాయి.

విజయవాడ, గుంటూరు నగరాలలో బిర్యానీ, ఫాస్ట్‌ఫుడ్ వ్యాపారం జోరుగా సాగుతోంది. బిర్యానీ పాయింట్లు ఎక్కడపడితే అక్కడ వెలుస్తున్నాయి. కాలు బయట పెట్టకుండా జుమాటో, స్విగ్గీ వంటి ఆన్‌లైన్ సర్వీసుల ద్వారా ఇంటి వద్దకే వేడివేడిగా బిర్యానీ వచ్చేస్తున్నాయి. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తున్న ఆహారంలో 90 శాతం నాన్ వెజ్ వంటకాలే ఉంటున్నాయి. ఇళ్లలో సైతం నూడిల్స్, బర్గర్లు వంటి వంటలను తయారు చేసుకుని లాగించేస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్, బిర్యానీలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం యువత, చిన్నారుల్లో ఊబకాయానికి దారితీస్తోందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

- ఒబెసిటీతో ప్రమాదం

ఇటీవల 26 ఏళ్ల యువకుడు బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై ఆస్పత్రిలో చేరాడు. ఊబకాయం వల్ల మెటబాలిజం దెబ్బతిని, నియంత్రణ లేని మధుమేహం, అధికరక్తపోటు కారణంగా అతను బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురైనట్లు వైద్యులు నిర్ధారించారు. చిన్నప్పటి నుంచి అధిక కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల ఈ సమస్య వచ్చినట్లు పేర్కొన్నారు. ఇలా చాలా మంది ఊబకాయంతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. చిన్నవయస్సులో ఒబెసిటీ ఉన్న వారిలో మధ్య వయస్సు వచ్చేసరికి మధుమేహం, రక్తపోటు, డైస్టిపీడెమియా వంటి వ్యాధులబారిన పడే అవకాశం ఉంది. బిర్యానీలు అధికంగా లాగించే వారిలో 90 శాతం మందికి ఫ్యాటీ లివర్ ఉంటున్నట్లు వైద్యులు చెపుతున్నారు. ఒబెసిటీ మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, ఒవేరియన్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. రక్తనాళాల్లో కొల్రస్టాల్ గడ్డలు ఏర్పడి బ్రెయిన్‌స్ట్రోక్, హార్ట్ ఎటాక్ కూడా రావచ్చునని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

ఇలా చేస్తే మేలు

విద్యార్థులకు పాఠాలతోపాటు యోగా, ధ్యానంపై రోజూ గంట శిక్షణ ఇవ్వాలి. ఇంట్లో చిన్న చిన్న వ్యాయామాలు చేయాలి. కనీసం రోజులో ఏడు నుంచి ఎనిమిది గంటలపాటు నిద్రపోవాలి.

ఆర్గానిక్ ఆహారానికి గిరాకీ

మధ్య వయసు, వృద్ధుల ఆహార పద్ధతుల్లో మార్పులు వస్తున్నాయి. 45 ఏళ్ల వయసు దాటిన వారు పాత తరం ఆహార పద్ధతులను మళ్లీ అలవాటు చేసుకుంటున్నారు. అలాంటి వారి కోసం నగరంలో ఆర్గానిక్ పంటలు, ఆహార పదార్థాల స్టాళ్లు వెలుస్తున్నాయి. ఆర్గానిక్ కూరగాయలు, చిరుధాన్యాలను ఇటీవల కాలంలో ఎక్కువగా భుజిస్తున్నారు.

ఆస్తి పన్ను మదింపు-హైకోర్టులో పిల్

- ఆస్తి పన్ను మదింపు విధానాన్ని మార్చండిహైకోర్టులో పిల్

రాజధాని వార్తలు, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఆస్తి పన్నును భూములు, భవనాల అద్దె విలువ ఆధారంగా కాకుండా.. వాటి మూలధన విలువ ఆధారంగా మదింపు చేసేందుకు వీలు కల్పిస్తూ ప్రభుత్వం గతేడాది నవంబర్ 24న జారీ చేసిన జీవో 198, అదే రోజున జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైంది.

జీవో 198తో పాటు గెజిట్ నోటిఫికేషన్‌ను రాజ్యాంగ విరుద్ధంగా, చట్ట విరుద్ధంగా ప్రకటించి, వాటిని రద్దు చేయాలని కోరుతూ స్వచ్ఛంద సంస్థ 'అవగాహన' కార్యదర్శి కె.శివరామిరెడ్డి, మరో ముగ్గురు ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఇందులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శిని ప్రతివాదులుగా పేర్కొన్నారు. పాత విధానంలోనే ఆస్తి పన్ను వసూలు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలని కోర్టును కోరారు. ఈ వ్యాజ్యంపై సోమవారం సీజే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపే అవకాశం ఉంది.

Yasin Khan, Biuryani Specialist, Guntur, 9490742601



vitap.ac.in
admission@vitap.ac.in
0863-2370444

విద్య పర్యాటకం సాంస్కృతికం వ్యాపారం

srmap.edu.in
admissions@srmap.edu.in
800-599-2233

ఎపిఎండిసి పై సమీక్షా సమావేశం

◆ ఎపిఎండిసి కార్యకలాపాలను సమీక్షించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సంస్థ చైర్ పర్సన్ శ్రీమతి షమీమ్ అస్లాం

◆ సమీక్షలో పాల్గొన్న గనులశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది, ఎపిఎండిసి విసి&ఎండి విజి వెంకటరెడ్డి, సంస్థ సలహాదారు డిఎల్ఆర్ ప్రసాద్

రాజధాని వార్తలు, విజయవాడ:: వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో ఆంధ్ర ప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, భూగర్భ గనుల శాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఏపీఎండీసీ చైర్ పర్సన్ శ్రీమతి షమీమ్ అస్లాం ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది.హాఈ సమావేశంలో గనుల శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ గోపాలకృష్ణ ద్వివేది, ఏపీఎండిసి విసి&ఎండి విజి వెంకటరెడ్డి, సంస్థ సలహాదారు డిఎల్ఆర్ ప్రసాద్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న ఎపిఎండిసిని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంస్థకు మరింత తోడ్పాటును అందించేందుకు ప్రజాప్రతినిధిగా అనుభవం ఉన్న చైర్ పర్సన్ ను ప్రభుత్వం నియమించిందని, శ్రీమతి షమీమ్ అస్లాం అటు ప్రభుత్వంకు, ఇటు సంస్థకు మధ్య వారధిగా నిలుస్తారని అన్నారు.

ఈ సందర్భంగా ఎపిఎండిసి విసి&ఎండి విజి వెంకటరెడ్డి వివిధ విభాగాల వారీగా సంస్థ పనితీరును, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థగా ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల్లో తన కార్యక్రమాలను విస్తరిస్తోంది ఆయన తెలిపారు. ఇప్పటికే మధ్యప్రదేశ్, జారండ్,హా చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఖనిజ వెలికితీతకు ఏపీఎండీసీ శ్రీకారం చుట్టిందని అన్నారు. సులియారీ కోల్ మైన్స్ లో పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. బ్రహ్మదియా కోల్ మైన్ లో కూడా పనులు ప్రారంభించేందుకు రంగం సిద్ధమైందని అన్నారు.హా అంతే కాకుండా బైరటీస్ ఖనిజ వెలికితీత కార్యక్రమాల ద్వారా ఎపిఎండిసి అంతర్జాతీయ మార్కెట్లో కీలక స్థానంలో నిలుస్తోందని తెలిపారు. అలాగే రాష్ట్రంలో గ్రానైట్, బీచ్ శాండ్, సిలికాశాండ్, కాల్సైట్, బాల్ క్లే వంటి ఖనిజ వనరులను కూడా వెలికి తీయడం ద్వారా సంస్థ తనహా సామర్థ్యాన్ని విస్తరించుకుంటోందని తెలిపారు.హా మైనింగ్ ప్రాంతాల్లో సామాజిక బాధ్యతతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. కడపజిల్లా మంగంపేటలోని బెరైటీస్ మైనింగ్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఎపిఎండిసి ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా ఆధునిక వైద్య సేవలు అందించడం,హాఉచిత వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని వెల్లడించారు. దీంతోపాటు మంగంపేట కేంద్రంగా కేంద్రంగా ఉన్నత ప్రమాణాలతో కూడిన పాఠశాలను ఏర్పాటు చేసి వందలాది మంది విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకు వచ్చిందని అన్నారు. అలాగే కడప, చిత్తూరు జిల్లాల పరిధిలో సురక్షితమైన మంచినీటిని ప్రజలకు అందించేందుకు 72 హ్యాబిటేషన్ లలో ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తోందని తెలిపారు. మైనింగ్ కార్యక్రమాలతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ప్రభుత్వ తోడ్పాటుతో భవిష్యత్తులో ఏపీఎండీసీ మరిన్ని రాష్ట్రాల్లో ఖనిజ వెలికితీత కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉంటుందని అన్నారు.

ప్రభుత్వ ప్రీ-మెట్రిక్ మైనారిటీ బాలుర వసతి గృహము (హాస్టల్)
6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే మైనారిటీ విద్యార్థులకు ఈ వసతి గృహములో 100 మందికి చేరుటకు అవకాశము కలదు.
అర్హతలు : ఏదేని మైనారిటీ వర్గానికి చెందిన వారై ఉండాలి. (ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, సిక్కులు అయి ఉండాలి), తల్లితండ్రుల వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలలో రూ.1లక్ష 50 వేలు, పట్టణ ప్రాంతాలలో రూ. 2 లక్షలలోపు ఉండాలి. తెల్ల రేషన్ కార్డు దారులై ఉండాలి. నాన్ లోకల్ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఎస్.సి., ఎస్.టి., బి.సి, ఓ.సి విద్యార్థులకు 10%, వికలాంగులకు 3% సీట్లు రిజర్వు చేయబడినవి.
సదుపాయాలు : ఈ వసతి గృహమునందు విద్యార్థులకు ఉచిత వసతితో పాటు, భోజనము, పాలు, గ్రుడ్లు, రాగిజావ, దుస్తులు, బెడ్‌షీట్స్, నోట్‌బుక్స్ మరియు కాస్మెటిక్స్ తదితర వసతులు కల్పించబడును.
వివరములకు సంప్రదించవలసిన చిరునామా :
జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి కార్యాలయం, గవర్నరుపేట రోడ్, స్టేట్ గెస్ట్‌హౌస్ కాంపౌండ్, విజయవాడ, ఫోన్ : 0866-2975206.
వసతి గృహ సంక్షేమాధికారి, డా.నం. 39-5-7ఇ, మస్జిద్ వీధి, దర్గాహిజ్రా ఇస్లామ్ హైస్కూల్ ఎదురుగా, లబ్బీపేట, విజయవాడ, సెల్ : 8008234928.

డాక్టర్ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి 133వ జయంతి వేడుకలు తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పార్టీ కార్యాలయ ఇంచార్జి లేళ్ళ అప్పిరెడ్డి, నవరత్నాల కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణ మూర్తి ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు.

COVID HELPLINE 104

ఎపిఎస్ఎస్‌డిసిలో అయోధ్య రామిరెడ్డి...

రాజధాని వార్తలు, తాడేపల్లి :రాష్ట్రంలోని యువత, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి) చేస్తున్న కృషిని రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి అభినందించారు. శుక్రవారం 03-09-2021 న తాడేపల్లిలోని ఎపిఎస్ఎస్‌డిసి కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఎపిఎస్ఎస్‌డిసి సిబ్బందితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగాఎపిఎస్ఎస్‌డిసి అమలు చేస్తున్న వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, లక్ష్యాలను సంస్థ ఎండి ఎన్ బంగారరాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

అనంతరం ఆళ్ల అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాల్లోనూ మార్పులు తీసుకురావాలని ఆయన సూచించారు. నిర్మాణ రంగం, మౌళిక సదుపాయాలు, సర్వీసెస్, వ్యవసాయ, అనుబంధ రంగాలకు ఎక్కువ డిమాండ్ ఉందని.. ఈ రంగాల్లో ఎక్కువ మందికి మార్కెట్ లో వస్తున్న ట్రెండ్స్ కు అనుగుణంగా శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మిషనరీ, మ్యాన్ పవర్, మెటీరియల్, మనీ అండ్ మేనేజ్మెంట్ విభాగాల్లో ఆటిట్యూడ్, స్కిల్స్, నాలెడ్జ్ పెంచేలా ఎపిఎస్ఎస్‌డిసి శిక్షణా కార్యక్రమాలు ఉండాలని ఆయన సూచించారు.ఎపిఎస్ఎస్‌డిసికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డితోపాటు ఎపిఎస్ఎస్‌డిసి ఎండి ఎన్. బంగారరాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డాక్టర్ డి.వి రామకోటిరెడ్డి, కె. విజయ్ మోహన్ కుమార్, సీజీఎంలు, జీఎంల ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

Reachout to 2 Lakh readers via
Rajadhani Vartalu Call us: 94406 62699

ఎస్ఆర్ఎం ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

రాజధాని వార్తలు, అమరావతి: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం(04-09-2021) సాయంత్రం నిడమర్రు జిల్లా పరిషత్ హైస్కూల్లో గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం సత్కరించింది. హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో యూనివర్సిటీ ప్రొఫెసర్ మారం పార్థసారధి, స్టూడెంట్స్ అఫైర్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ రేవతీ బాలక్రిష్ణన్, చీఫ్ లయజన్ ఆఫీసర్ పూండ్ల రమేష్ కుమార్, పీఆర్వో వేణుగోపాల్ ప్రసంగించారు. గురువుల ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులు గుర్తుంచుకోవాల్సిన అంశాలను విశదీకరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య పెరగాల్సిన

సత్ సంబంధాఆలను ప్రొఫెసర్ పార్థసారథి వివరించి, ఉజ్వల భవిష్యత్ కోసం విద్యార్థులు పాటించాల్సిన ముఖ్య సూచనలు గుర్తు చేశారు, అనంతరం ఉన్నత పాఠశాలలోని 25 మంది ఉపాధ్యాయులను ఎస్ఆర్ఎం యూనివర్సిటీ దుశ్శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించింది. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీల్లో విజేతలైన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, నరసింహారావు, సీనియర్ స్కూల్ అసిస్టెంట్ నిర్మల స్టూడెంట్స్ అఫైర్స్ కమిటీ మేనేజర్ నరేంద్రబాబు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

srmap.edu.in

'లాభం' ట్రైలర్ విడుదల చేసిన సేతుపతి

విజయ్ సేతుపతి, శ్రుతిహాసన్ జంటగా నటించిన చిత్రం లాభం. ఏకకాలంలో తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. లాయర్ శ్రీరామ్ సమర్పణలో శ్రీ గాయత్రీ దేవి ఫిలిమ్స్ పతాకంపై నిర్మాత బత్తుల సత్యనారాయణ నిర్మిస్తున్న ఈ సినిమాకు ఎస్.పి.జననాథన్ దర్శకత్వం వహిస్తున్నారు. వినాయకచవితి సందర్భంగా సెప్టెంబర్ 9న ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. తాజాగా విజయ్ సేతుపతి ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా విజయ్ సేతుపతి మాట్లాడుతూ..."ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సినిమాను నా సొంత బ్యానర్ లో నిర్మించాను. కథ చాలా యూనిక్ గా ఉంది... ఓ మెసేజ్ ఇచ్చేలా

సినిమాను తీశాము. రైతులు ఎదుర్కొంటున్న గిట్టుబాటు ధర సమస్య... వ్యవసాయ భూముల పైనా... పంటల పైనా కార్పొరేట్ కంపెనీల ఆధిపత్యం... ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపైనా చాలా కూలంకషంగా ఇందులో చూపించడం జరిగింది.

ట్రైలర్ లో కూడా అదే చూపించాము. తప్పకుండా ఈ సినిమా ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది. ఈ సినిమాను తెలుగులో విడుదల చేస్తున్న నిర్మాతలకు నా అభినందనలు" అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ "రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఓ మెసేజ్ ఓరియెంటెడ్ సినిమాను అన్ని కమర్షియల్ హంగులతో తెరకెక్కిన ఈ చిత్రాన్ని తెలుగులో శ్రీ గాయత్రీ దేవి ఫిలిమ్స్ బ్యానర్‌పై తెలుగు ప్రేక్షకులకు అందిస్తుండటం హ్యాపీగా ఉంది. విజయ్ సేతుపతి చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నందుకు గర్వంగా ఉంది ' అన్నారు.

అన్ని మతాల ఆకాంక్ష శాంతి స్థాపనే..

విజయవాడ: "సమాజ సంస్కరణలో ధార్మిక గురువుల పాత్ర" అనే అంశంపై ధార్మిక గురువులు రౌండ్ టేబుల్ సమావేశం ధార్మిక సత్సంగ వేదిక, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో మంగళవారం(31 -08 -2021) గాంధీనగర్ ప్రెస్ క్లబ్ నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ మతాల ధార్మిక గురువులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలు మతాల గురువులు మాట్లాడుతూ నేటి పాలకులు మతాన్ని తమ స్వార్థానికి వినియోగించుకుంటున్నారని, శాంతి స్థాపనకు అందరం కలిసి కృషి చేయాలని తెలిపారు. భారతదేశం సెక్యులర్ దేశమని, లౌక్యంతోనే ప్రజలందరూ కలసి జీవించాలని ధార్మిక గురువులు ఆకాంక్షించారు

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com